


# నేరము

**మూలవాక్యము:**

**మత్తయి 27:13** కాబట్టి పిలాతు నీ మీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని ఆయనను అడిగెను.

ప్రధాన యాజకులు, పెద్దలు యేసయ్యపై అసూయతో ఎలాగైనా ఆయనను చంపవలెనని ఆయన పైన అనేకమైన నేరములు మోపారు. అవేమిటో వాక్యములో గమనిద్దాం.

### ❖ యేసు క్రీస్తుపైన మోపబడిన నేరములు:-

#### I) దైవ ద్రోహము:

**దేవదూషణ చేసెను (దేవుని కుమారుడు అని చెప్పుకున్నాడు) అనే నేరము:-**

**మత్త 26:65** ప్రధాన యాజకుడు తన వస్త్రము చింపుకొని -వీడు దేవదూషణ చేసెను; మనకిక సాక్షులతో పని ఏమి? ఇదిగో ఈ దూషణ మీరిప్పుడు విన్నారు.

**దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టగలను అనే నేరం**

**మత్తయి 26:61** తుదకు ఇద్దరు మనుష్యులు వచ్చి వీడు దేవాలయమును పడగొట్టి, మూడు దినములలో దానిని కట్టగలనని చెప్పెననిరి.

#### 2) రాజ ద్రోహము:

**జనమును తిరుగబడ ప్రేరేపించాడు. కైసరుకు పన్నియ్యవద్దు. నేనే రాజును, అనే నేరములు.**

**లూకా 23:2** ఇతడు మా జనమును తిరుగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తును ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయన మీద నేరము మోపసాగిరి.

#### 3) దేశ ద్రోహము:

**ప్రజలను రేపుచున్నాడు అనే నేరము:-**

**లూకా 23:5** అయితే వారు ఇతడు గలిలయ దేశము మొదలుకొని ఇంత వరకును యూదయ దేశమందంతట ఉపదేశించుచు ప్రజలను రేపుచున్నాడని మరింత పట్టుదలగా చెప్పిరి.

**వీడు దుర్మార్గుడు, అనే నేరము:-**

**యోహాను 18:30** అందుకు వారు వీడు దుర్మార్గుడు కాని యెడల వీనిని నీకు అప్పగించియుండమని అతనితో చెప్పిరి.

❖ ఎవరెవరు నేరము మోపారు:-

1. ప్రధాన యాజకులు అనేకమైన నేరములు మోపారు:

మార్కు 15:3 ప్రధానయాజకులు ఆయన మీద అనేకమైన నేరములు మోపగా

2. పెద్దలు నేరము మోపారు:

మత్త 27:12: ప్రధానయాజకులును పెద్దలును ఆయనమీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తరమేమియు ఇయ్యలేదు.

❖ యేసయ్యపై మోపబడిన నేరములు రుజువు కాలేదు:

1. పిలాతు నాకు ఏ నేరము కనబడలేదు.

లూకా 23:4 పిలాతు ప్రధాన యాజకులతోను జన సమూహములతోను ఈ మనుష్యునియందు నాకు ఏ నేరమును కనబడలేదనెను.

2. మరణమునకు తగిన నేరమేమియు నాకు కనబడలేదు.

లూకా 23:22 మూడవ మారు అతడు ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెను? ఇతనియందు మరణమునకు తగిన నేరమేమియు నాకు అగపడలేదు. గనుక ఇతని శిక్షించి విడుదల చేతునని వారితో చెప్పెను.

3. హేరోదుకు కూడ ఏ నేరము కనబడలేదు:-

లూకా 23:14,15 హేరోదునకు కూడ కనబడలేదు. హేరోదు అతని మా యొద్దకు తిరిగి పంపెను గదా; ఇదిగో మరణమునకు తగినదేదియు ఇతడు చేయలేదు.

మత్తయి 26: 59 ప్రధానయాజకు లును, మహా సభవారందరును, యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధసాక్ష్యము వెదకుచుండిరి కాని అబద్ధసాక్షులనేకులు వచ్చినను సాక్ష్యమేమియు దొరకలేదు.

యేసయ్య సవాలు : నాలో పాపమున్నదని మీలో ఎవరు స్థాపించగలరు అని యేసయ్య సవాలు విసిరారు. అయితే ఆనాటి యూదా సమాజము కాని, హేరోదు సామ్రాజ్యము కాని ఏసయ్యలో పాపము వున్నదని నిరూపించలేకపోయారు

నేడు యేసయ్య పాపి అని ప్రజలను మభ్యపెట్టడానికి ఆయనకు మగ్ధలేనె మరియతో వివాహమైనదని వివాదాస్పద పుస్తకాలు రచించి సినిమాలు సృష్టించి సిగ్గుపడ్డ మతోన్మాద గుంపులను మనము చూస్తున్నాము. ఎవరు ఎన్ని సృష్టించినా యేసయ్య పరిశుద్ధుడని మన అందరి హృదయాలకు తెలుసు.

ముగింపు:- ఏ నేరము చేయని యేసయ్య మన కొరకు మరణించారు. ఆసత్యాన్ని మనము అర్థము చేసుకోవాలి. అప్పుడే మనము క్రీస్తు కొరకు ఈ లోకంలో సాక్షులుగా జీవించగలము.

అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికిని దయ చేయును గాక. ఆమేన్...